: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
**ఆచార్య మొక్కా జగన్నాథరావు**
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
**ఆచార్య తుపాకుల అశోక్**
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 8 | 29-11-2021 | పుటలు : 4


# నన్నయకు అరుదైన గౌరవం


## 100 వెబినార్లకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు సర్టిఫికెట్టును ఆవిష్కరిస్తున్న వీసీ

**25.11.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి అరుదైన గౌరవం లభించిందని, యూనివర్సిటీ నిర్వహించిన వంద వెబినార్లకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు గుర్తింపు లభించాయని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. యూనివర్సిటీ ఈసీ హాల్ లో అధికారులతో వీసీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు కు సంబంధించిన సర్టిఫికెట్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ యావత్ ప్రపంచం కోవిడ్ సంక్షోభంలో భయభ్రాంతులకు గురవుతున్నప్పుడు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లాక్ డౌన్ ను సద్వినియోగం చేసుకుంటూ విజ్ఞాన వికాసాల వైపు అడుగులు వేసిందని అన్నారు. సంక్షోభాన్ని సద్వినియోగం చేసుకుంటూ విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలతో జాతీయ అంతర్జాతీయ వెబినార్లు నిర్వహించి విలువైన విజ్ఞాన సంపదను సమాజానికి అందించామని చెప్పారు. 11.05.2020 నుండి 30.08.2020 వరకు 476 రోజుల వ్యవధిలో 100 వెబినార్లు నిర్వహించినందుకు ఇండియ బుక్ ఆఫ్ రికార్డ్సు దక్కాయని అన్నారు. యూనివర్సిటీ ద్వారా 100 వెబినార్లును అత్యంత వేగంగా నిర్వహించినందుకు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు ఎడిటోరియల్ బోర్డ్ ద్వారా ధ్రువీకరణ లభించిందన్నారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు వంటి అరుదైన గౌర వాలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి లభించడం ఎంతో గర్వకారణమని తెలియ జేసారు. యూనివర్సిటీ నాక్ గుర్తింపులో ఈ రెండు రికార్డ్సు మరింత ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఇదే స్ఫూర్తితో నాక్ లో మంచి గ్రేడ్ ను సాధించే విధంగా అందరూ కృషి చేయాలని చెప్పారు. కోవిడ్ ను జయిస్తూ లాక్ డౌన్ సమయంలో వెబినార్లు నిర్వహించి అరుదైన గౌరవాన్ని దక్కించుకోవడంలో సహకరించిన విశ్వవిద్యాలయ సిబ్బంది అందరికీ,వెబ్ మాస్టర్ కి అభినందనలు తెలియజేసారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మరియు విశ్వవిద్యాలయ అధికారులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ ఒకే రోజు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు మరియు ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు వంటి ఉన్నతమైన గౌరవ ప్రకటనలను వినడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సంవత్సరమే యూనివర్సిటీకి ఐ.ఎస్.ఓ., ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపులు లభిం చాయని చెప్పారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు కోవిడ్ సంక్షోభంలో సమర్థ వంతంమైన పరిపాలనను అందిస్తూ విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపించారని అభి నందించారు. వీసీ మార్గదర్శకంలో విశ్వవిద్యాల యంలోని అన్ని విభాగాలు వెబినార్లు నిర్వహించి విలువైన విజ్ఞానాన్ని సమాజానికి అందించాయన్నారు. అరుదైన గౌరవంలో అందరిని భాగస్వామ్యం చేసిన వీసీ జగన్నాథరావుకు అధికారులు కృతజ్ఞతలు తెలియజేస్తూ నాక్ సాధనకు సమష్టిగా కృషి చేస్తామన్నారు. విశ్వవిద్యాలయ అధికారులు వీసీ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసారు. వెబినార్ల నిర్వహణలో సాంకేతిక సహకారం అందించిన వెబ్ మాస్టర్ ఎం. శ్రీనివాసరావు, రాఘవులు, బుక్ ఆఫ్ రికార్డ్సు దరఖాస్తు చేసేందుకు సహకరించిన ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, అధ్యాపకులు బి.బి.అహ్మద్ ఆలీ, తన విద్యార్థి మోక్ష లను వీసీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎస్.టేకి, డా.కె.రమణేశ్వరి, డా.వి. పెర్సిస్, ప్రత్యేకాధికారులు ఆచార్య కె.శ్రీరమేష్, డా.ఎం.కమలకుమారి, విశ్వవిద్యా లయ అధికారులు ఆచార్య పి.సురేష్ వర్మ, డా.బి.కెజియారాణి, డా.ఎ.మట్టారెడ్డి, డా.పి.విజయనిర్మల, డా.కె.నూకరత్నం, డా.కె.వి.స్వామి, డా.ఎన్.ఉదయ్ భాస్కర్, డా.పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



11/25/21, 10:35 AM    Gmail - Record Confirmation_Asia Book of Records

Gmail    Moksha Rayalu <mokesh.g@gmail.com>

**Record Confirmation_Asia Book of Records**

**Confirmation ABR** <confirmation@asiabookofrecords.com>    Sat, Oct 30, 2021 at 12:05 PM
To: mokesh.g@gmail.com
Cc: vibha@indiabookofrecords.in, neerja@indiabookofrecords.in, abr@asiabookofrecords.com

Dear Prof.M.Jagannadha Rao,

**Application ID:** 39583,

Greetings from the Asia Book of Records!

**Congratulations!**

We appreciate the effort and patience shown by you. Your skills have been acknowledged and as per the verification done by the **Editorial Board of 'Asia Book of Records'**, only the **best** has been selected and approved by us. The title and content have been created as per our verification and are given below.

This is a confirmatory email for your record, titled, '***Fastest to organise 100 webinars by a university***' in Asia Book Records-next edition.

***RECORD TITLE & DESCRIPTION***

***Fastest to organise 100 webinars by a university***
***Adikavi Nannaya University (established on April 22, 2006) of Andhra Pradesh, India, set a record for being the fastest to organise 100 webinars. The university organised 100 webinars in 476 days from May 11, 2020 to August 30, 2021, as confirmed on October 23, 2021.***

Kindly go through this write-up. If any correction is required kindly inform us through email within 2 days or else it shall be considered as final.

How to avail Certificate
You can now order your ABR Achiever's Pack with a certificate by paying **Rs. 11, 800/- (including GST/10,000+18%)** within 15 days after receiving this email. Please note that this amount is non-refundable.

Achiever's Certificate Pack Contains-
· One certificate of your achievement in the special box.
· Asia Book of Records special box– Badge, Medal, pen

Payment Details:
You can pay the amount for achiever pack by the **PayU** link mentioned below:

https://www.payumoney.com/webfronts/#/index/appreciation

# ఉపకులపతి ఉవాచ



**నమస్సులు !!**

చరిత్రపుటల్లో గోదావరి జిల్లాలకు విశేష స్థానముంది. శాతవాహనుల కాలం నుంచి శతాబ్దాలపాటు సాంస్కృతిక చరిత్రను సొంతం చేసుకున్న ప్రాంతమిది. రాజమహేంద్రవరంలో గౌతమీ తీరాన రాజరాజనరేంద్రుని ఆస్థాన ప్రధాన పండితునిగా, కవిగా వర్ధిల్లి ఆంధ్ర మహాభారతానికి శ్రీకారం చుట్టిన నన్నయ భట్టారకుని పేరు మీదుగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉభయ గోదావరి జిల్లాల విద్యాభివృద్ధికి కృషి చేయటం అభినందనీయం.

తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో అర్ధ శతాబ్దికి పైగా చరిత్రగల కళాశాలలున్నాయి. విశేషమైన విద్యా సేవలు అందిస్తున్నాయి. తర్వాత కాలంలో ఎన్నో కళాశాలలు వచ్చాయి. గోదావరి జిల్లాల కళాశాలల చరిత్రను నన్నయవాణి పత్రిక ద్వారా దశదిశలా సమాజానికి అందించాలన్నది మా ఆశయం. కావున ఆయా కళాశాలల స్థాపన, చరిత్ర, వ్యక్తులు, విభాగాలు, ఫోటోలు, మొదలగు విశేషాలను నన్నయవాణికి అందిస్తారని ఆశిస్తున్నాను.

**ధన్యవాదాలతో....**

**ఆచార్య మొక్కా జగన్నాథ రావు**
ఉపకులపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం


# మంచిమాట

మాటను బట్టే మనిషి వివేకవంతుడో, వివేకహీనుడో తెలుస్తుంది. మనిషికి గుర్తింపు వచ్చేది పుట్టుక వల్ల కాదు, అతని మంచి నడవడిక వలన మాత్రమే!



-డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్

# సంపాదకీయం




## ఖలీల్ జిబ్రాన్

'నీ నుదుటికి చెమటపట్టించు
అది నీ తలరాతను మారుస్తుంది'

సంస్కృతంలో 'కృషితో నాస్తి దుర్భిక్షం' వంటి మాటకు ఇది స్వేచ్ఛానువాదం అనిపిస్తుంది. ఏదేమైనా ఈ రెండూ శక్తివంతమైన సూక్తులు అని మాత్రం చెప్పొచ్చు.

'నాకు చెప్పులు లేవని బాధపడ్డాను, మొన్న కాళ్ళే లేనివాణ్ని చూసేంత వరకు'

మనిషి తనకు కొన్ని లేవని బాధ పడతాడు. అసలేమీ లేనివాని పరిస్థితి ఏంటనేది పై మాటల్లోని అంతరార్థం. ఉన్న దానితో సంతృప్తి చెందడం ఒక అంశం. లేనిది కావాలని కష్టించి చివరికి సాధించడం ఒక పద్ధతి. కానీ
లేని దానికోసం అసంతృప్తిగా జీవిస్తూ పైకి సంతృప్తిగా జీవించేవాళ్ళు సమాజంలో ఎక్కువ మందుంటారు.

'స్వర్గం నా పక్క గదిలో ఉంది. దాని తాళంచెవి ఎక్కడో పెట్టి మరిచాను'

జీవన పరమార్థం తాళంచెవి. అది దొరికేవరకు, తెలిసే వరకు ప్రక్క గదిలోకి ప్రవేశం లేదు. జీవితానికి సంబంధించిన ఆనందం మన పక్కనే ఉంది. గమనించక దురాశ, అవినీతి, అన్యాయ మార్గాలలో పడి సుడిగుండంవలె తిరిగే మనుషులకు ఇదొక సూచన.

ఇలా రెండేసి పాదాల్లోనో, నాలుగేసి మాటల్లోనో శక్తివంతమైన భావాన్ని కవితారూపంలో లోకానికి అందించిన కవి ఖలీల్ జిబ్రాన్. ఇంగ్లీష్ మాస్టార్లు గిబ్రాన్ అని కూడా అంటారు. **1883** లో పుట్టిన లెబనాన్ దేశస్థుడు. అమెరికా వలస వెళ్లి అక్కడే అనేక రచనలు చేసి ప్రపంచ ఖ్యాతిని సంపాదించుకొని **48**వ ఏట తన మాటల్ని, ఆలోచనల్ని మనకి వదిలి పెట్టి వెళ్ళాడు. మహాకవిగా, కళాకారునిగా, శిల్పిగా, మహా దార్శనికునిగా పేరొందాడు. **20**వ శతాబ్దపు డాంటేగా, మధ్య ఆసియా టాగోర్ గా పిలువబడ్డాడు. పేరు తెచ్చి పెట్టిన పుస్తకం ప్రాఫెట్ (ప్రవక్త).హృదయానికి ఉత్తేజాన్ని, మనసుకు మహాకల్లోలాన్ని కలిగించే రచనలు ఆయనవి. ఆదర్శ మానవ సమాజ ఆవిర్భావాన్ని ఆశించిన మహాకవి. అక్షరాల హద్దులు పెట్టుకోకపోయినా అల్ప పదాల్లోనే అనల్పమైన జీవిత అనుభవాన్ని ప్రదర్శించేందుకు జిబ్రాన్ ప్రయత్నించాడు.

"ఎత్తుకెగిరి చూస్తే దేశానికి దేశానికి,
తీరానికి తీరానికి మధ్య ఎల్లలు కనపడవు.
అసలు నీవు ఎత్తుకి ఎగరలేవు కదా! ఎదగలేవు కదా!!"

విశాల హృదయభావాల్ని మనుషులు ఏనాటికి పొందుతారనే వేదన కవిలో గూడుకట్టుకుని ఉంది.ఎదుటి వాళ్ళు
బాధ పడ్డాసరే వాస్తవాల్ని రాశాడు. ఆకాశంలోనూ, అనంతమైన సాగరంలోనూ హద్దులు, సరిహద్దులూ లేవు. మనిషికి మనిషికి మధ్య మాత్రం ఇనుప గోడలు, ఇరుకు గోడలు నిర్మాణమై ఉన్నాయి. కులం, మతం, వర్గం, జాతి, భాష ఏదైనా కావచ్చు. బహుశా టాగోర్ మహాశయుడన్న 'నేరో డొమెస్టిక్ వాల్స్' అవే కాబోలును. మనిషి మానవత్వంతో మనీషిగా మారుతుంటే మహోన్నతుడవుతాడంటారు మహనీయులు. సామాన్యుడు మాన్యుడుగా మారతాడు.ఆ ఎదగడంలో కలిగిన విశాల హృదయం తాలూకు భావనలో హద్దులు, గీసుకున్న గీతలు కనిపించవు.భేదాలుగా అనిపించవు.
మనిషి తాను నేలమీదే నిలబడి ఉన్నాననే విషయాన్ని మర్చిపోకూడదు.తల ఆకాశంలో ఉన్నా కాళ్లు భూమిమీదనే ఆనించి ఉంచటం అవసరం కాబట్టి.

"అది ఒక ఉన్నత శిఖరం సందేహం లేదు దాన్ని అధిరోహించాలనుకుంటున్నావు మంచిదే. అయితే ఎప్పటికైనా నువ్వు కిందికి దిగిరాక తప్పదు.
దిగివచ్చి, దిగువ లోయలోని వారితో కలసి జీవించక తప్పదు. అలా చేయగలిగితేనే ఆ శిఖరానికి ఔన్నత్యం ఆపాదించిన గౌరవం నీకు దక్కుతుంది!!"

మూలాల్ని మర్చిపోకూడదనేది జిబ్రాన్ అందించిన సందేశం. మూలాన్ని స్పృశిస్తున్నప్పుడే, గుర్తుంచుకున్నప్పుడే ఎదిగిన మార్గంలోని ప్రతి అంశం ఔన్నత్యాన్ని సంతరించుకుంటుంది. లభించిన హోదా గౌరవాన్ని కలిగి ఉంటుంది.

జిబ్రాన్ అంతర్ముఖావలోకనం అనల్పంగా కలిగిన కవి. జీవితమంటే ఎన్నో విషయాల సమాహారం.వాటిని అత్యద్భుతంగా అల్పాక్షరాల్లో చెప్పిన కవి జిబ్రాన్.

# దేశంలోనే తొలి చారిత్రక ఎం.ఓ.యు

### ఎన్.ఐ.టి, జె.ఎన్.టి.యు.కె, నన్నయ, వై.ఎస్.ఆర్ హార్టికల్చర్ వర్సిటీల మధ్య ఎంఓయూ


అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న వీసీలు

దేశంలోనే తొలి చారిత్రక అవగాహన ఒప్పందం ఉన్నత విద్యా సంస్థల మధ్య కుదిరింది. ఎన్.ఐ.టి, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, జె.ఎన్.టి.యు కాకినాడ, డాక్టర్ వై.ఎస్.ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీలు ఒక క్లస్టర్‌గా ఏర్పడ్డాయి. క్లస్టర్ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు నలుగురు అవగాహన ఒప్పందాలపై సంతకం చేసారు. ఒప్పందాలపై క్లస్టర్ కోఆర్డినేటర్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆచార్య సి.ఎస్.పి.రావు, జె.ఎన్.టి.యు కాకినాడ ఉపకులపతి ఆచార్య జివిఆర్ ప్రసాదరాజు, డాక్టర్.వై.ఎస్.ఆర్. హార్టికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య టి. జానకీరామ్ సంతకం చేశారు. అంతర్-సంస్థాగత సహకారాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయా జిల్లాల్లో ఉన్న విశ్వవిద్యాలయాలను క్లస్టర్ గా కేంద్రీకృతం చేసి ఉన్నత విద్యాభివృద్ధికి ప్రయత్నిస్తున్నామన్నారు. దానిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉభయగోదావరి జిల్లాలో తొలిసారిగా ఉన్నత విద్యా సంస్థలు ముందుకు వచ్చి అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం హర్షణీయమన్నారు. ఉన్నత విద్యా ప్రణాళిక బోర్డు సిఫారసుల ప్రకారం, ఈ ప్రాంతీయ క్లస్టర్ జిల్లాల్లోని కేంద్ర మరియు రాష్ట్ర విశ్వవిద్యాలయాల మధ్య ఇంటర్-ఇన్‌స్టిట్యూషనల్ సహకారానికి సంభావ్య ప్రాంతాలు మరియు విద్యా కార్యక్రమాలు, అధ్యాపకుల మార్పిడి, విద్యార్థుల మార్పిడి, ఫ్యాకల్టీ మార్పిడి, పరిశోధన ప్రాజెక్టులు, కమ్యూనిటీ సేవా ప్రాజెక్ట్‌లు, మౌలిక సదుపాయాలు మరియు పరిశోధన వనరుల భాగస్వామ్యం మొదలైన రంగాలలో సహకరించడానికి రూపొందించబడిందన్నారు. సార్వత్రిక అవసరాల కోసం ఈ సహకార కార్యాచరణ ఫలితంగా కొత్త నాలెడ్జ్ ఫోరమ్‌ని సృష్టించాలని ఆశిస్తున్నామన్నారు. నన్నయ వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం చారిత్రక అంశమని భవిష్యత్తులో క్లస్టర్ అభివృద్ధి ఫలాలను గోదావరి యువత చూస్తుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా క్లస్టర్ గ్రూప్ పనిచేస్తుందని, ఉన్నత విద్యాభివృద్ధికి పాటు పడతామని అన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యా విజ్ఞాన ప్రగతి, పరిశోధనలు, ప్రాజెక్టుల అభివృద్ధి జరుగుతాయన్నారు. కేంద్ర సంస్థ అయిన ఎన్.ఐ.టి., సాంకేతిక విశ్వవిద్యాలయమైన జె.ఎన్.టి.యు.కె., ఉద్యానవన నేపథ్యమైన డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ లతో ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ వంటి అన్ని విభాగాలకు చెందిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కలిసి పనిచేయడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఎన్.ఐ.టి. డైరెక్టర్ ప్రొఫెసర్ సి.ఎస్.పి. రావు మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ద్వారా గోదావరి ప్రాంతంలోని ఉన్నత విద్యా సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఎన్.ఐ.టి.లో ప్రతిభావంతులైన అధ్యాపకులు, అత్యంత ప్రేరణ పొందిన విద్యార్థులు మరియు మంచి సహకార భాగస్వాములు ఉన్నారన్నారు. స్థానిక కమ్యూనిటీ సేవా-ఆధారిత పరిశోధన ప్రాజెక్టలను అమలు చేయడానికి, సహకరించడానికి కొత్త జ్ఞానం మరియు అభ్యాస ప్లాట్‌ఫారమ్‌ను సృష్టించడం ప్రధాన లక్ష్యాలలో ఒకటన్నారు. జె.ఎన్.టి.యు. కాకినాడ ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. ప్రసాదరాజు మాట్లాడుతూ ఉన్నత విద్యా సంస్థలు తమ తమ ప్రదేశాలలో అందుబాటులో ఉన్న వనరులు మరియు నైపుణ్యంపై దృష్టి పెట్టాలన్నారు. సాంకేతిక అభివృద్ధిని సాధిద్దామని తెలియజేశారు. అన్ని అంశాలలో స్వయం-స్థిరమైన క్యాంపస్‌లుగా రూపాంతరం చెందడానికి కన్సల్టెన్సీ సేవల ద్వారా నిధులను పొందాలన్నారు. డాక్టర్.వై.ఎస్.ఆర్. హార్టికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య టి. జానకీరామ్ మాట్లాడుతూ డాక్టర్ వై.ఎస్.ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ తక్కువ కాలంలోనే అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. గోదావరి జిల్లాలో ప్రత్యేకతను సంతరించుకున్న కడియం నర్సరీలతో ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎఫ్.ఎం. రేడియోను విశ్వవిద్యాలయం తరుపున నడుపుతున్నారు. ఈ అవగాహన ఒప్పందంతో నాలుగు విద్యాలయాలకు ఎంతో ప్రయోజనాలు చేకూరుతాయని ఆశిస్తున్నామన్నారు. అనంతరం నిర్వాహకులు అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. నన్నయ విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ కె.రమణేశ్వరి, ప్రొఫెసర్. ఎస్.టేకి, డా.వి.పెర్సిస్, డా. బి. జగన్ మోహన్ రెడ్డి, ప్రొఫెసర్ వై శ్రీనివాసరావు, డా.ఎ.మట్టారెడ్డి, ఎన్.ఐ.టి. అధికారులు డాక్టర్ దినేష్, పి.శంకర్ రెడ్డి, ప్రొఫెసర్ జి.ఆర్.కె. శాస్త్రి, ప్రొఫెసర్ జి. రవికిరణ్ శాస్త్రి, డా.వి.సుదర్శన దీప, డా.పి.శంకర్, జెఎన్టియుకె అధికారులు డాక్టర్ ఎల్.సుమలత, డా.ఎన్.మోహన్ రావు, డా.వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారులు డా. బి. శ్రీనివాసులు, డా.కె.గోపాల్, డా. డి.వి.స్వామి, డా.కె. ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ హాస్టల్‌ను పరిశీలించిన రిజిస్ట్రార్



**24.11.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉమెన్స్ హాస్టల్ ను రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్ బుధవారం పరిశీలించారు. హాస్టల్లో భోజనం నాణ్యతను రిజిస్ట్రార్ పరిశీలించారు. భోజన నాణ్యతను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఛీఫ్ వార్డెన్ డా. పి. విజయనిర్మల కు సూచించారు. హాస్టల్ లో ఉన్న అసౌకర్యాలపై దృష్టి సారించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు.

# విద్యార్థుల సౌకర్యాలకు ప్రాధాన్యమివ్వండి


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**22.11.21 (మీడియాసెల్)** విద్యార్థుల సౌకర్యాలకు ప్రాధాన్య మివ్వాలని, వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని హాస్టల్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. సోమవారం రిజిస్ట్రార్ మరియు యూనివర్సిటీ ఇంజనీర్లతో వీసీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్షాల కారణంగా క్యాంపస్ లో పెరిగిపోతున్న తుప్పలను నివారించి ఎప్పటికప్పుడు క్యాంపస్ ను శుభ్రంగా ఉంచాలన్నారు. పాములు, విష కీటకాలు సంచరించకుండా ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కెమికల్స్ ను పిచికారీ చేయాలన్నారు. క్యాంపస్ లోని ప్రధాన రహదారుల్లో లైటింగ్ ను మరింత పెంచాలని చెప్పారు. హాస్టల్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వేడివేడిగా అందించాలని చెప్పారు. విద్యార్థులు సమస్యలను తెలియజేసేందుకు క్యాంపస్ లో కంప్లైంట్ బాక్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ వారం బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్ ఛీఫ్ వార్డెన్ లతో రిజిస్ట్రార్,ఇంజనీర్లు మాట్లాడి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, యూనివర్సిటీ ఇంజనీర్ డా.కె.నూకరత్నం, ఎం.కిరీటికుమార్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు ఉండాలి




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**24.11.21 (మీడియాసెల్)** ఉన్నత విద్యలో పరిశోధనలకు అధిక ప్రాధాన్యమివ్వాలని, ఆధునిక పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ మరియు యోగి వేమన యూనివర్సిటీ కడప సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం "ఉన్నత విద్యా సంస్థలలో పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలు" అనే అంశంపై ఆన్లైన్ కార్యశాలను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో అతిథిగా ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఆచార్య కె.రామమోహన రావు, సభాధ్యక్షులుగా యోగి వేమన యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.సూర్యకళావతి, రిజిస్ట్రార్ ఆచార్య డి.విజయరాఘవప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ నేటి మన ఆధునిక పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించే విధంగా పరిశోధనలలో నాణ్యత ప్రమాణాలను పెంచాలన్నారు. పరిశోధనలకు అవసరమైన ఆర్థిక సహకారాలను పెంచుకోవాలని తెలిపారు. పరిశోధనలకు కావల్సిన వసతులను,వనరులను సమకూర్చాలని మరియు సంబంధిత సంస్థల కొలాబ్రేషన్ ఎంతో అవసరమని చెప్పారు. విద్యార్థి దశ నుండే పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించే విధంగా పాఠ్యాంశాలు,బోధనలు ఉండాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా పరిశోధనల అభివృద్ధి మరింత పెరుగుతుం దని భావిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జె.ఎన్.టి.యు. అనంతపూర్ వీసీ ఆచార్య జి.రంగజనార్ధన, విర్ఛో హయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ డా.తుమ్మూరు మురళి, ఆచార్య ఎ.రవీంద్రనాథ్, డా.యు.చంద్రశేఖర్, డా.జి.రవీంద్రనాథ్, కన్వీనర్ డా.ఎన్.వెంకటరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో డిసెంబర్ 3 న మేనేజ్మెంట్ ఫెస్ట్



**27.11.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 3న మేనేజ్మెంట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారని ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూని వర్సిటీ ఈసీ హాల్ లో ఫెస్టివల్ కు సంబం ధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ వివరాలు తెలియ జేస్తూ 'సవిస్కార 2కె21' పేరుతో విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు మేనేజ్మెంట్ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నారని అన్నారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగే ఈ కార్యక్రమానికి యూని కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులతో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యా లయం కళాశాలల సంబంధిత విభాగం విద్యార్థులు, అధ్యాపకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ అధ్యాపకులు, విద్యార్థులు సంయుక్త సహకారాలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్ర మంలో అందరూ పాల్గొని విజ్ఞానాన్ని, సృజనాత్మక శక్తిని పెంపొం దించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్ టేకి, డా.ఎన్. ఉదయ భాస్కర్, డా.ఉమామహేశ్వరి, విశ్వ విద్యాలయాల అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# నన్నయ అలుమ్నిని ప్రారంభించిన వీసీ

## "అనూరా"(ANURAA) పేరుతో అలుమ్ని రిజిస్ట్రేషన్




**27.11.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం అలుమ్ని అసోసియేషన్ "అనూరా" (ANURAA) పేరుతో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు విశ్వవిద్యాలయ అలుమ్ని(పూర్వ విద్యార్థుల సమితి) ప్రారంభించారు. యూనివర్సిట లోని ఈసీ హాల్ లో "అనూరా" ప్రారంభోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. "అనూరా" పేరుతో రిజిస్ట్రేషన్ అయిన విశ్వవిద్యాలయ అలుమ్ని సర్టిఫికెట్లను, బ్రోచర్లను వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధిలో అలుమ్ని కీలక పాత్రను పోషిస్తుందని అన్నారు. దేశ విదేశాలలో అలుమ్ని సహకారంతో విశ్వవిద్యాలయాలు అభివృద్ధి చెందిన నేపథ్యాలను వివరించారు. విశ్వవిద్యాలయ నాక్ గుర్తింపులో అలుమ్నికి ప్రత్యేక పాయింట్లు ఉంటాయని అన్నారు. "అనూరా" అనే మాటకు అర్థం సూర్యుని రథసారథి అని, విశ్వవిద్యాలయ ఔనత్యాన్ని, కీర్తిప్రతిష్టలను దేశవిదేశాలలో వ్యాపింపచేసే సారథులుగా పూర్వ విద్యార్థులు ఉండాలన్నారు. విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపించే మార్గదర్శిగా అలుమ్ని పని చేయాలన్నారు. "అనూరా" చీఫ్ పెట్రాన్ వీసీ, పెట్రాన్స్ రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్స్ డీన్స్, ప్రెసిడెంట్ గాదె కిషోర్, వైస్ ప్రెసిడెంట్ డా.ఎం.కమలకుమారి, సెక్రెటరీ సుంకర నాగేంద్ర కిషోర్, ట్రెజరర్ ఎం.శ్రీరామరాజు, జాయింట్ సెక్రెటరీ జి.రాంబాబు, డైరెక్టర్స్ డా.డి.జ్యోతిర్మయి, పి.ఆనంద్, శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మరియు ఫ్యాకల్టీ అలుమ్ని అసోసియేషన్ సభ్యుల భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ లో మంచి గ్రేడ్ రావటానికి అవసరమైన ఐ.ఎస్.ఓ., ఎ.ఐ.సి.టి.ఇ. మరియు అలుమ్ని వంటి అన్ని అంశాలు సమకూరుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేసారు. విశ్వవిద్యాలయలో చదివిన ప్రతీ విద్యార్థి 'అనూరా అలుమ్ని' లో సభ్యులుగా ఉంటారని సమష్టిగా పని చేసి విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం పాటుపడాలని తెలిపారు. విశ్వవిద్యాలయ అలుమ్నితో పాటు ఆయా విభాగాలు ప్రత్యేక అలుమ్నిలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు ఆచార్య ఎస్.టేకి, డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.కె.సుబ్బారావు, డా.కె.వి.స్వామి, డా.ఎన్.ఉదయభాస్కర్, డా.పి.వెంకటేశ్వరరావు, డా.మురళి మరియు అలుమ్ని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతతో రచనలుండాలి



**26.11.21 (మీడియాసెల్)** సామాజిక బాధ్యతతో రచనలు ఉండాలని, సాహిత్యం సమాజాన్ని చైతన్యపరచాలని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వల్లభుని నిర్మల ప్రసాద్ రచించిన చతుష్కావ్యావిష్కరణ సభ మరియు సమైక్య భారతి కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్ పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి హాజరయ్యారు. సదస్సు కన్వీనర్ గా డా.తరపట్ల సత్యనారాయణ వ్యవహరించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమాన్ని అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఏ.పి.జన్.కో విశ్రాంత డివిజనల్ ఇంజనీర్ వల్లభుని నిర్మలప్రసాద్ రచించిన ముత్యాల మెరుపులు, నిర్మలాత్మ శతకం, భావ విహంగాలు,వెన్నెల సుమ సారికలు వంటి నాలుగు పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో కవులు రచనలు చేయాలని అన్నారు. రచయితలు,కవులు తాము నమ్మిన సిద్ధాంతాలను ఆచారిస్తూ వాటినే రచనల రూపంలో సమాజానికి అందించాలన్నారు. కోవిడ్ సమయంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతి నివేదికను తెలియజేసారు. నూరు వెబినార్లు ద్వారా విశ్వవిద్యాలయం సాధించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు దక్కాయన్నారు. ఇంటర్నెట్ యుగంలో భాష, సాహిత్యాల పట్ల ప్రజలకు ఆసక్తి తక్కిందని సాహిత్య ఔనత్యాన్ని పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. సమాజం పట్ల విశ్వవిద్యాలయానికి ఉన్న సామాజిక బాధ్యతతో తెలుగు సాహిత్య అకాడమి కార్యక్రమాలకు సహకారం అందిస్తామని చెప్పారు. రచయితలను ఒక వేదికపైకి తీసుకువచ్చి సాహిత్య చైతన్యాన్ని నేటి తరానికి అందించేందుకు ప్రయత్నిస్తామన్నారు. వృత్తి రీత్యా ఇంజనీర్ అయినా సాహిత్యంపై ఆసక్తితో వల్లభుని నిర్మల ప్రసాద్ చేసిన రచనలు సాహిత్య అభిలాషను తెలియజేస్తున్నాయని ప్రశంసించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్ పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి మాట్లాడుతూ సాహిత్యాన్ని, సంస్కృతిని పెంపొందించేందుకు సాహిత్య అకాడమి కృషి చేస్తుందని అన్నారు. జాతీయోద్యమంలో సాహిత్యం కీలక పాత్రను పోషించి సమాజాన్ని చైతన్యం చేసిందని గుర్తుచేసారు. సామాజిక అంశాలను కథా వస్తువుగా చేసుకొని రచనలు చేయాలన్నారు. సోషల్ మీడియా యువత మానసిక రుగ్మతలకు కారణం అవుతుందని, అదే సోషల్ మీడియాను ఉపయోగించుకొని సాహిత్య పరిమళాలు వెదజల్లాలని పిలుపునిచ్చారు. సాహిత్య అకాడమి ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను, ప్రభుత్వ సహకారాలను ఆమె వివరించారు. తరువాత అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసారు. అనంతరం సదస్సుకు హాజరైన 60 మంది కవులు వివిధ అంశాలపై తమ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, చతుష్కావ్యకర్త వల్లభుని నిర్మలప్రసాద్, విశ్రాంత ప్రిన్సిపాల్ వల్లభుని సత్యమణి, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షులు వడలి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాశ్, తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షులు జక్కంపూడి విజయలక్ష్మి,ప్రోగ్రాం కన్వీనర్ డా.తరపట్ల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, తెలుగు శాఖాధిపతి డా.కె.వి.ఎన్.డి. వరప్రసాద్, సహాయాచార్యులు డా.డి.లక్ష్మీనరసమ్మ, పరిశోధక విద్యార్థులు ఎస్.రాజా,ఎం.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# డా.డి.ఎస్.ఎన్.రాజు విజ్ఞానం విద్యార్థులకు అందాలి



**24.11.21 (మీడియాసెల్)** ఓ.ఎన్.జి.సి. డిజిఎం గా విధులు నిర్వహించి ఇటీవల మరణించిన ప్రముఖ మైక్రోపాలియోంటాలజిస్ట్ డా.డి.ఎస్.ఎన్. రాజు సేవలు అభినందనీయమని,వారి విజ్ఞానం విద్యార్థులందరికీ అందించడమే నిజమైన నివాళి అని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. డా.డి.ఎస్.ఎన్.రాజు పేరు మీదుగా ఆయన భార్య దాట్ల సత్యవతి రాజు ఆదికవి నన్నయ యూనివర్సిటీ జియోసైన్సెస్ విభాగానికి భూవిజ్ఞాన శాస్త్ర అధ్యయనాలకు సంబంధించిన 80కి పైగా పరిశోధన పత్రాలు, 130 కి పైబడి గ్రంథాలు,180 చార్టులు, 2 మైక్రోస్కోప్స్ సమర్పించారు. బుధవారం వీసీ కార్యాలయంలో ఆచార్య మొక్కా జగన్నాథరావు డి.ఎస్.ఎన్.రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వవిద్యాలయానికి డి.ఎస్.ఎన్.రాజు భూవిజ్ఞానశాస్త్ర అధ్యయనాల జ్ఞాపకాలను బహూకరించిన దాట్ల సత్యవతిరాజును వీసీ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఓ.ఎన్.జి.సి. డిజిఎం గా సేవలందిస్తున్నప్పటి నుండి డా.డి.ఎస్.ఎన్.రాజు పరిచయం ఉందని, ఆంధ్రవిశ్వవిద్యాలయంలో డెల్టా ప్రాజెక్టుల విషయంలో అనేక విషయాలను పంచుకొనేవారమని చెప్పారు. మైక్రోపాలియోంటాలజిస్ట్ గా మంచి గుర్తింపు పొందడంతో పాటు నిత్యం తన వృత్తిలో నిమగ్నమై ఉండేవారని తెలిపారు. ఓ.ఎన్.జి.సి. గోదావరి కృష్ణా బేసిన్ మరియు డెహ్రాడూన్ లో గ్యాస్, పెట్రోలియం ని ేక్ష ఎా ల న ం గుర్తించడంలో డి.ఎస్.ఎన్.రాజు విశేష కృషి చేసి ఎన్నో ఫలితాలను అందించా రన్నారు. పరి శోధకులకు చక్కని మార్గనిర్దేశం చేస్తూ సౌమ్యంగా మెలిగే వారని చెప్పారు. యూనివర్సిటీ జియోసైన్సెస్ విభాగానికి అందించిన విజ్ఞాన సంపదను విద్యార్థులంతా సమగ్రంగా ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే డా.డి.ఎస్.ఎన్.రాజుకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. డా.డి.ఎస్.ఎన్.రాజు భార్య సత్యవతిరాజు మాట్లాడుతూ ఆయన నిత్యం పరిశోధనలలో మమేకమయ్యేవారని, నూతన విషయాలను అన్వేషించడానికి ప్రాధాన్యత ఇచ్చేవారని తెలిపారు. ఆయన పరిశోధనలు, అధ్యయనాల పై ఇండిప్లెక్స్ (INDPLEX) ప్రాజెక్ట్ పేరుతో అమెరికాలో పర్డ్యూ యూనివర్సిటీ ప్రొ.జేమ్స్ ఓగ్ పనిచేస్తున్నారని అన్నారు. డి.ఎస్.ఎన్. రాజు విజ్ఞాన సంపద త్వరలో ఆన్లైన్లో అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి వారి జ్ఞాపకాలను అందించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, జియోసైన్సెస్ కోర్సుకోఆర్డినేటర్ డా.కె.నూకరత్నం, అధ్యాపకులు ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.కె.వి.స్వామి, డా.కె.శామ్యూల్ పీటర్, డా.జి.అప్పారావు, డా.కె.సుధారాణి, ఒనీల్ పాల్గొన్నారు.



డి.ఎస్.ఎన్.రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వీసీ



రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పిస్తున్న వీసీ

# రాజ్యాంగ ప్రతి ఉన్నతిని గౌరవించిన వీసీ

**26.11.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ ప్రతి ఔనత్యాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు కొనియాడారు. శుక్రవారం యూనివర్సిటీలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వీసీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేంద్ర గ్రంథాలయంలోని రాజ్యాంగ నమూనా వద్ద బాబురాజేంద్రప్రసాద్, డా.బి.ఆర్.అంబేద్కర్, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలికలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రపంచ దేశలలో భారతదేశ గొప్పతనాన్ని తెలియజేసే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులకు నివాళులర్పిస్తూ, అందరికీ 72వ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసారు. దేశంలోని కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించే విధంగా భారత రాజ్యాంగం లిఖించబడిందన్నారు. భారతదేశాన్ని సార్వభౌమ,లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా నెలకొలిపేందుకు కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగ ఫలాలను భవితరాలకు అందించాలని తెలియజేసారు. భారత రాజ్యాంగ ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసే విధంగా భారతీయులు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను అందుకుంటూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.తరువాత రాజ్యాంగ ప్రతిజ్ఞను విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పఠించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్ డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.కె.సుబ్బారావు, డీన్స్ డా.ఎ.మట్టారెడ్డి, డా.పి.వెంకటేశ్వరరావు, డా.ఎన్.ఉదయ్ భాస్కర్, డా.ఎం.గోపాలకృష్ణ,గ్రంథాలయాధికారి డా.టి.సింహాచలం,సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం క్యాంపస్లో భారత రాజ్యాంగ దినోత్సవ సభలో ప్రసంగిస్తున్న ప్రత్యేక అధికారి ఆచార్య కె. శ్రీరమేష్



కాకినాడ క్యాంపస్ లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో అతిథులుగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రత్యేక అధికారి డా.ఎం. కమలకుమారి

# గూడెం క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తాం




సమావేశంలో మాట్లాడుతున్న వీసీ



**27.11.21 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ ను అభివృద్ధి చేస్తామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. శనివారం తాడేపల్లిగూడెం క్యాంపస్ ను వీసీ పరిశీలించారు. క్యాంపస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను ప్రారంభించి, నిర్మాణంలో ఉన్న ఫార్మసీ భవనాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం క్యాంపస్ కు అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు. తాడేపల్లిగూడెం క్యాంపస్ కు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని, నూతన సంవత్సర కానుకగా క్యాంపస్ ఉంటుందన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం మరియు విద్యార్థులకు వై-ఫై ఫెసిలిటీలను కల్పిస్తామన్నారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఫార్మసీలకు సంబంధించిన లేబరేటరీలను అభివృద్ధి చేస్తామన్నారు. విద్యార్థులంతా ఆన్లైన్ ప్లాట్ఫాం పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. లక్ష్య సాధన కోసం విద్యార్థులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అతి తక్కువ కాలంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వందకుపైగా వేబినార్లు నిర్వహించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్సు ను సాధించిన సందర్భంగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావును క్యాంపస్ ప్రత్యేక అధికారి ఆచార్య కొట్టి శ్రీరమేశ్, సిబ్బంది సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంపస్ అధికారులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జియోస్పేషియల్ టెక్నాలజీతో నగరాభివృద్ధి



వెబినార్ లో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

**28.11.21 (మీడియాసెల్)** సుస్థిరమైన నగరాలను అభివృద్ధి చేయడంలో జియోస్పేషియల్ టెక్నాలజీస్ పాత్ర కీలకంగా ఉంటుందని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,డిపార్టమెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో "జియోస్పేషియల్ టెక్నాలజిస్ ఫర్ సస్టేనబుల్ స్మార్ట్ సిటీస్" అనే అంశంపై నేషనల్ వెబినార్ ను నిర్వహించారు.ఈ వెబినార్ కు అధ్యక్షులుగా డా.వి.పెర్సిస్, కన్వీనర్ గా సిహెచ్.శ్రీవర్మ వ్యవహరించారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ జియోస్పేషియల్ టెక్నాలజీస్ భౌగోళిక మ్యాపింగ్ మరియు విశ్లేషణకు దోహదపడుతుందని, భూమికి సంబంధించిన డేటాను పొందడానికి దానిని ఉపయోగించడానికి వీలవుతుందన్నారు. నేటి ఆధునిక సమాజంలో నగరాల అభివృద్ధికి జియోస్పేషియల్ టెక్నాలజీస్ ఎంతో కీలకమని వివరించారు. వాతవరణ సూచన, ట్రాఫిక్, ఫుడ్ ఆర్డర్ డెలివరీ, యాప్ లకు నావిగేషన్, రూట్ మ్యాపింగ్, జియోస్పేషియల్ జీవవైవిధ్య పరిరక్షణ, అటవీ అగ్నిమాపక అణచివేత, వ్యవసాయ పర్యవేక్షణ, రహదారుల మౌళిక సదుపాయాలు, ప్రజారోగ్యం వంటి అన్ని రంగాల్లో జియోస్పేషియల్ టెక్నాలజీస్ ఉపయోగపడతాయన్నారు. రిమోట్ సెన్సింగ్, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్, ఇంటర్నెట్ మ్యాపింగ్ టెక్నాలజీలు వంటివి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి, అభివృద్ధికి నిదర్శనాలుగా ఉన్నాయన్నారు.సెంటర్ ఫర్ జియోస్పేషయల్ టెక్నాలజీకి సంబంధించి గరుడాలిటిక్స్ సంస్థతో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటుందన్నారు. తరువాత గరుడాలిటిక్స్ సి.ఈ.ఓ. డాక్టర్.వి.ఎస్.ఎస్.కిరణ్ మాట్లాడుతూ జియోస్పేషియల్ టెక్నాలజీస్ లో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించారు. పట్టణాలు, నగరాల్లో స్థిరమైన అభివృద్ధికి జియోస్పేషియల్ టెక్నాలజీలు ఏ విధంగా ఉపయోగపడ తాయో తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, కన్వీనర్ సిహెచ్.శ్రీరమేష్, గరుడాలిటిక్స్ సి.ఈ.ఓ డా.వి.ఎస్.ఎస్. కిరణ్, సోల్యూషన్ ఇంజనీర్ స్వీటీ అహూజ, సి.టి.ఓ. జయన్తా పొడ్డార్, జి.ఎస్.ఐ ఎనలిటిక్స్ సిహెచ్.రిథమ్, యూనివర్సిటీ అధ్యాప˘కులు ఆచార్య పి.సురేష్ వర్మ, డా.పి.వెంకటేశ్వరరావు, డా.కె.నూక˘రత్నం వెబ్ మాస్టర్ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నన్నయ - గరుడాలిటిక్స్ మధ్య ఎం.వో.యు.



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో గరుడాలిటిక్స్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటాం. గరుడా లిటిక్స్ సంస్థ స్పేషియల్ టెక్నా లజీ , జి.ఐ.ఎస్., రిమోట్ సెన్సింగ్ వంటి అంశాలలో పరిశోధన, సహకారం, శిక్షణ వంటివి అందిస్తుంది. మా గురు వులు ఆచార్య మొక్కా జగన్నాథరావు ఉపకుల పతిగా సేవ లందిస్తున్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని సాంకేతికపరంగా అభివృద్ధి చేసేందుకు నావంతు కృషి చేస్తాను. స్పేషియల్ టెక్నాలజీ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసేందుకు మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ కు ప్రాజెక్టు ప్రపోజల్స్ పంపేందుకు ప్రయ త్నిస్తున్నాం. విశ్వవిద్యాలయంలో సాంకేతిక పరమైన ప్రాజెక్టులు, రిసెర్చ్‌లు, కన్సల్టెన్సీలు నిర్వహిస్తాం. జియోస్పేషియల్ టెక్నాలజీకి సంబంధించి వివిధ కోర్సులను యూనివర్సిటీ నుండి అందిం చేందుకు ప్రయత్నిస్తాం .

- డా.వి.ఎస్.ఎస్.కిరణ్ ,సి.ఈ.ఓ గరుడాలిటిక్స్






ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in